ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం 11 ఏప్రిల్ 2025
www.prajaasswaramdaily.com
2 pm

# సెల్ ఫోన్ల చోరీ ముఠాల పట్టివేత

## 1060 సెల్ ఫోన్లు స్వాధీనం

హైదరాబాద్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్లు చోరీ చేస్తున్న ముఠాలను పోలీసులు పట్టుకున్నారు. 1060 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్లలో, ఒంటరిగా వెళుతున్న వారిని టార్గెట్‌గా చేసుకొని సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోర్టల్ ల్లో నమోదు చేసుకున్న వారికి తిరిగి ఫోన్లను అందజేశారు సైబరాబాద్ క్రైమ్ డీసీపీ ఎల్.సి. నాయక్.

మొత్తం ఐదు టీమ్ లు పగలు, రాత్రి కష్టపడి ఫోన్ లను రికవరీ చేశారు.. ఫోన్ పోగొట్టుకున్న బాధ, బాధితులకు మాత్రమే తెలుస్తుంది.. ఎన్నో కుటుంబాలు సెల్‌ఫోన్ పోగొట్టుకొని నలిగిపోతున్నాయి.. సెల్‌ఫోన్ పోతే ఎలా రిపోర్ట్ చేయాలో కూడా ఎవరికి తెలియడం లేదు.. సీఈఐఆర్ పోర్టల్ ను కేంద్రం ఆధునీకీకరించింది.. ఇప్పటి వరకు 9505 ఫోన్ లను అన్ బ్లాక్ చేశాం. 18 లక్షల రూపాయల విలువైన సెల్‌ఫోన్‌లను రికవరీ చేశాము.. నిత్యావసర వస్తువులలో సెల్‌ఫోన్ ఒకటిగా మారిపోయింది.. కాబట్టి సెల్‌ఫోన్‌లను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.





# హైకోర్టు విచారణ 17కు వాయిదా

## బీఆర్ ఎస్ రజతోత్సవ సభ అనుమతి నిరాకరణ
## న్యాయస్థానంను ఆశ్రయించిన నేతలు

హైదరాబాద్: ఎల్కతుర్తిలో బీఆర్ ఎస్ రజతోత్సవ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ నెల 17కి వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 27న ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ తరపు న్యాయవాది పేర్కొన్నారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని బీఆర్ ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరపు న్యాయవాది సమయం కోరారు. ఈ నెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సభకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ నెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# నయీమ్ కేసులో.. రంగంలోకి ఈడీ



## పెద్ద మొత్తంలో అక్రమ ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తింపు

హైదరాబాద్ : గ్యాంగ్‌స్టర్ నయీమ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నయీమ్ కేసులో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగనుంది. అతను పెద్ద మొత్తంలో అక్రమ ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు. పలువురు రాజకీయ నేతలు, వ్యాపారులకు నయీమ్ బినామీగా ఉండి.. వారి లావాదేవీలకు అండగా ఉండి డబ్బుల తరలింపుకు పాల్పడ్డట్లు గుర్తించారు. కాగా 2016, ఆగస్టులో తెలంగాణ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. ఇక, నయీమ్ ఎన్‌కౌంటర్ తర్వాత పెద్ద మొత్తంలో ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. నయీమ్‌తోపాటు అతడి భార్యాపిల్లలు, బావమరిది, బినామీల పేరుతో పెద్ద ఎత్తున ఆస్తులను గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈడీ అధికారులు నయీమ్ పై మనీలాండరింగ్ కేసు నమోదు చేశారు. తాజాగా ఈడీ చర్యలు ప్రారంభించింది.

నయీమ్ కు సంబంధించిన 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడి చర్యలు చేపట్టింది. 35 ఆస్తులను నయీమ్ కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించింది. కుటుంబ సభ్యులు హసీనా బేగం ,తహీరా బేగం, సలీమా బేగం, అబ్దుల్ సలీం, అహేలాబేగం, సయ్యద్ నిలోఫర్ ,ఫిర్దోస్ అంజుమ్, మహమ్మద్ ఆరిఫ్ ,హసీనా కౌసర్ పేర్ల మీద రిజిస్టర్ చేసినట్లు గుర్తించింది. వారి పేర్లను ఈసీఐఆర్ లో నమోదు చేసి పలుమార్లు సమన్లు పంపిన స్పందించలేదు.

# పూలే విగ్రహ ఏర్పాటుకు సీఎం.. స్థల పరిశీలన

## నెక్లెస్ రోడ్‌లో మహనీయుని విగ్రహం ఏర్పాటు చేసేందుకు సుముఖత

హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు విషయంలో ఆయన జయంతి రోజే హైదరాబాద్ నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో విగ్రహ ఏర్పాటుకు ఈరోజు సీఎం రేవంత్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తదితరులతో కలిసి ఆయన స్థలాన్ని పరిశీలించారు. విగ్రహ స్థలం కోసం సర్వే చేసి పూర్తిస్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ రూపకల్పన చేయాలని చేయాలని అన్నారు.

ఇవాళ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా అంబర్‌పేటలో ఆయన విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇన్‌చార్జి రోహిన్‌రెడ్డి, తదితరులలు పాల్గొన్నారు.



# 3 స్వర్ణ కిరీటాలు బహూకరణ

తిరుమల: ఒంటిమిట్ట కోదండ రామయ్యకు పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి స్వర్ణ కిరీటాలు బహూకరించారు. 6కోట్ల 60 లక్షల రూపాయలతో 7 కిలోల బంగారంతో సీతారామ లక్ష్మణులకు మూడు కిరీటాలు తయారు చేయించారు. ఆలయంలో టీటీడా చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామలరావుకు అందజేశారు. అనంతరం కిరీటాలకు ప్రత్యేక పూజలు చేయించి స్వామివార్ల మూలమూర్తులకు అలంకరించారు.



# శ్రీధర్ బాబులో సీఎం అయ్యే అర్హతలున్నాయి

## కాకుంటే అక్రమ వసూళ్లు చేయడం ఆయనకు చేతకాదు
## అందుకే పార్టీ వెనుకడుగు వేస్తోంది
## తెలగాణ ముఖ్యమంత్రిని మార్చాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచన
## ఎంపీ ధర్మపురి అర్వింద్



హైదరాబాద్ : తెలంగాణలో ముఖ్యమంత్రిని మార్చాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచిస్తోందని అని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ముఖ్యమంత్రి అయ్యే అన్ని అర్హతలు మంత్రి శ్రీధర్ బాబుకు ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు. శుక్రవారం అర్వింద్ మీడియాతో మాట్లాడారు. అయితే.. పార్టీలోని కొందరు నేతల్లాగా శ్రీధర్ బాబుకు అక్రమ వసూళ్లు చేయడం చేతకాదన్నారు. అందుకే ఆ పార్టీ అధిష్టానం వెనకడుగు వేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వసూళ్లకు పాల్పడటం, అధిష్టానానికి మూటలు పంపించడం శ్రీధర్ బాబుకు కూడా తెలిసి ఉంటే.. ఆయనే సీఎం అయ్యేవాడని అన్నారు. ఇటీవల కూడా ఆయన.. రాష్ట్రంలో బీజేపీకి సీఎం రేవంత్‌రెడ్డి సహకారం ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాకే బీజేపీ రాష్ట్రంలో బలపడిందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ప్రజలు రేవంత్ రెడ్డిని తురుంఖాన్ అనుకున్నారని, కానీ ఆయన జోకర్ అని సీఎం అయ్యాకే తేలిపోయిందని విమర్శించారు.

